తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
13 ఫిబ్రవరి 2026
పేజీలు : 8




# చండూరులో భారీ విజయోత్సవ ర్యాలీ

❍చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలు కైవసం

❍పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





**చండూరు ఫిబ్రవరి 13 (జనంసాక్షి)**
మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన పట్టును మరోసారి నిరూపించుకుంది. చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చండూరు పట్టణంలో నిర్వహించిన భారీ విజయోత్సవ ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొన్నారు. కార్యకర్తల కోలాహలం,బాణసంచా మోతల మధ్య ఈ ర్యాలీ అత్యంత ఉత్సాహంగా సాగింది. రాజగోపాల్ రెడ్డికి మునుగోడు.. వైఎస్సార్‌కు పులివెందుల లాంటిది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ప్రసంగంలో చండూరు పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం. రాబోయే మూడేళ్లలో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుతాం. పేదలకు ఇళ్లు: ఇండ్లు లేని పేదలను గుర్తించి, ప్రభుత్వ భూమి సేకరించి.. ప్రతి వార్డుకు 50 మంది చొప్పున పేదవారికి ఇండ్లు కట్టించి ఇస్తాం. గతంలో గెలిచిన వారిలాగా భూకబ్జాలు, పంచాయతీలు చేసే ప్రసక్తే లేదు. గెలిచిన ఏడుగురు కౌన్సిలర్ల తరపున నేను మాటిస్తున్నాను.. ప్రజలకు ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యుడిలా అండగా ఉంటాం. భావోద్వేగ బంధం "కడపలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పులివెందుల ఎలాగో.. మునుగోడు రాజగోపాల్ రెడ్డికి అలా". ప్రజలు తలదించుకునే పని ప్రాణం పోయినా చేయను. యువకులు మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు. వారిని సరైన మార్గంలో నడిపించి కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది.

**కాంగ్రెస్ - సీపీఐ ఐక్యతతోనే విజయం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**
ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... రాజగోపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ – సీపీఐ మిత్రపక్షాలు కలిసి పోటీ చేసి చండూరు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నాయని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి నిరంతరం ప్రజల కోసమే తపన పడతారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన వినూత్నంగా ఆలోచిస్తారు. కాంగ్రెస్, సీపీఐ పార్టీలు ఇలాగే ఐక్యంగా సాగితే నియోజకవర్గంలో తిరుగు ఉండదు. భవిష్యత్తులోనూ కలిసికట్టుగా పనిచేస్తూ మునుగోడును మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం."ఈ కార్యక్రమంలో గెలిచిన కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో

# కాంగ్రెస్ ఘనవిజయం

❍ పన్నెండు వార్డుల్లో పదకొండు స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో

❍ ఒకే ఒక్క వార్డులో బీఆర్ఎస్ విజయం



**హాలియా, ఫిబ్రవరి 13 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని హాలియా మున్సిపాలిటీలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం పన్నెండు వార్డుల్లో పదకొండు స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు కైవసం చేసుకొని పట్టణంపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. ఒకే ఒక్క వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు.

**వార్డులవారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి:**
1వ వార్డు గౌని రాజారమేష్ (కాంగ్రెస్) 296 ఓట్ల మెజారిటీతో విజయం, 2వ వార్డు నకరికంటి అన్నపూర్ణ (కాంగ్రెస్) 215 ఓట్ల మెజారిటీ, 3వ వార్డు కుందూరు వెంకట్ రెడ్డి (కాంగ్రెస్) 248 ఓట్ల మెజారిటీ, 4వ వార్డు కడమంచి ప్రమీల (బీఆర్ఎస్) 35 ఓట్ల మెజారిటీతో విజయం, 5వ వార్డు ? చిట్టిపోలు శ్రీదేవి (కాంగ్రెస్) 250 ఓట్ల మెజారిటీ, 6వ వార్డు బొంగరాల ఏసురాజు (కాంగ్రెస్) 385 ఓట్ల మెజారిటీ, 7వ వార్డు చింతల చంద్రారెడ్డి (కాంగ్రెస్) 651 ఓట్ల భారీ మెజారిటీ, 8వ వార్డు గోహార్ జబీనా (కాంగ్రెస్) 53 ఓట్ల మెజారిటీ, 9వ వార్డు చెరుపల్లి ముత్యాలు (కాంగ్రెస్) 195 ఓట్ల మెజారిటీ, 10వ వార్డు పిల్లి చంద్రకళ (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నిక, 11వ వార్డు ? దేపావత్ ప్రసాద్ (కాంగ్రెస్) 175 ఓట్ల మెజారిటీ, 12వ వార్డు ? ఎడవల్లి మేరీ (కాంగ్రెస్) 124 ఓట్ల మెజారిటీ సాధించారు. ఈ ఫలితాలతో హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని చాటింది. పట్టణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీలతో గెలిపించినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## చండూరు మున్సిపాలిటీలో

# హస్తం' జోరు..

❍వరుసగా రెండోసారి మున్సిపల్ చైర్మెన్ పీఠం కైవసం..!

❍ఇది ఒక అద్భుత ఘట్టం... రాజకీయ విశ్లేషకులు..

❍పార్టీ విజయం కాదు ప్రజల గెలుపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..





**చండూరు ఫిబ్రవరి 13 (జనంసాక్షి)**
చండూరు మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన ప్రభంజనాన్ని కొనసాగించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, వరుసగా రెండోసారి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. చండూరు మున్సిపాలిటీలోని మొత్తం 10 వార్డులకు జరిగిన

మిగతా 2లో

## మహా శివరాత్రికి ముస్తాబైన

ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతూ భక్తుల్ని ఆహ్వానిస్తోంది
ఆలయ కార్యనిర్వహణ అధికారి చుండూరి రామకోటేశ్వర రావు

# గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం



**ఖమ్మం, ఫిబ్రవరి13 (జనం సాక్షి):**
ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణలతో మార్మోగుతూ, భక్తులతో కిటకిటలాడబోతుంది . రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయ గోపురం దివ్యంగా

మిగతా 2లో

## చండూరు మున్సిపాలిటీలో

# హస్తం' జోరు..

ఎన్నికల్లో పార్టీల వారీగా గెలుచుకున్న స్థానాలు ఉన్నాయి: కాంగ్రెస్: 06,బీఆర్ఎస్: 03, సీపీఐ: 01 మెజారిటీకి కావాల్సిన స్థానాలను స్పష్టంగా గెలుచుకోవడంతో, చండూరు మున్సిపల్ పీఠం మరోసారి కాంగ్రెస్ ఖాతాలో చేరింది. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖాతాలో రెండవసారి చండూరు మున్సిపాలిటీ పీఠం కైవసం చేసుకుంది. చండూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఇప్పుడు రెండోసారి జరిగిన ఎన్నికల్లో కూడా అదే జోరును ప్రదర్శించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం విశేషం. వరుసగా రెండు సార్లు అధికారాన్ని చేజిక్కించుకోవడం ఒక అద్భుత ఘట్టంగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఇది ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలమైన పట్టును నిరూపిస్తోందని వారు భావిస్తున్నారు. ఫలితాల అనంతరం చండూరు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ.. తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇది కేవలం పార్టీ విజయం కాదు, చండూరు ప్రజల గెలుపు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన విజేతలు అని ఈ తీర్పు ద్వారా నిరూపితమైంది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అభివర్ణించారు. ఈ విజయంతో చండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరింత ఉత్సాహంతో కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా హస్తం పార్టీ హవా కొనసాగుతున్న వేళ, చండూరు ఫలితం ఆ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చింది.

## మహా శివరాత్రికి ముస్తాబైన గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం



వెలుగొందుతుండగా, ప్రత్యేక పుష్పాలంకరణలు, ఆకర్షణీయమైన తోరణాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారుజాము నుంచే పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లింగార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. రాత్రి పన్నెండు గంటలకు మహామంగళహారతి నిర్వహించగా, అనంతరం జాగరణ కార్యక్రమంలో భాగంగా భజనలు, శివతాండవ స్తోత్ర పారాయణం, శివనామ సంకీర్తనలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక దర్శన క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, వైద్య శిబిరం, పార్కింగ్ స్థలాలు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి చుండూరి రామకోటేశ్వర రావు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలివస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ మాట్లాడుతూ, మహా శివరాత్రి రోజున ఉపవాస దీక్షతో, భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆరాధిస్తే జీవితంలోని కష్టాలు తొలగి ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనందం కలుగుతాయని వివరించారు. రాత్రి జాగరణ చేసి 'ఓం నమః శివాయ' నామస్మరణ చేయడం ఎంతో పుణ్యఫలప్రదమని, శివలింగానికి అభిషేకం చేయడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని తెలిపారు. అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ మాట్లాడుతూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం విశేషమైనదని, ఇందులో పాల్గొనడం ద్వారా పాప విమోచనం కలిగి కుటుంబ సమృద్ధి చేకూరుతుందని చెప్పారు. ఈసారి కూడా వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలివస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ మాట్లాడుతూ, మహా శివరాత్రి రోజున ఉపవాస దీక్షతో, భక్తి శ్రద్ధలతో స్వామివారిని ఆరాధిస్తే జీవితంలోని కష్టాలు తొలగి ఐశ్వర్యం, ఆరోగ్యం, ఆనందం కలుగుతాయని వివరించారు. రాత్రి జాగరణ చేసి 'ఓం నమః శివాయ' నామస్మరణ చేయడం ఎంతో పుణ్యఫలప్రదమని, శివలింగానికి అభిషేకం చేయడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని తెలిపారు. అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ మాట్లాడుతూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం విశేషమైనదని, ఇందులో పాల్గొనడం ద్వారా పాప విమోచనం కలిగి కుటుంబ సమృద్ధి చేకూరుతుందని చెప్పారు.

# బ్యూటీ పార్లర్ నిర్వహణతో మహిళలకు ఆర్థిక అభివృద్ధి

## సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** బ్యూటీ పార్లర్ లతో మహిళలకు ఆర్థిక అభివృద్ధి తోపాటు మరింతగా అతివల అందం మెరుగులు దిద్దుకుంటుందని స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు పట్టణ కేంద్రంలో న్యూలుక్ బ్యూటీ పార్లర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందం అనేది భగవంతుడి వరం అని ఒకరి నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని అన్నారు. బ్యూటీ పార్లర్ ప్రస్తుత సమాజంలో ప్రతి వయసులో స్త్రీలు పిల్లలు తప్పకుండా వెళ్తున్నారని బ్యూటీ పార్లర్ వలన మహిళల్లో ఆర్థిక అభివృద్ధి, సమాజం మీద అవగాహన కలుగుతుందన్నారు. ఆధునిక యుగంలో శరీర ముఖాలకు జుట్టుకు సౌందర్య సాధనాల చికిత్స, చర్మ పోషణలో జీవనశైలి వేగంగా మారుతుందని అన్నారు. వినియోగదారులకు ఆకట్టుకునే విధంగా బ్యూటీ పార్లర్ లో ఆధునిక సౌకర్యాలు సేవలతో కూడిన ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. పెళ్లిళ్లకు, అన్ని రకాల శుభకార్యాలకు బ్యూటీ పార్లర్ ఎంతగానో దోహదం పడుతుందన్నారు. పట్టణ, పరిసర ప్రాంత గ్రామాల మహిళలు యువతులు చిన్నారులు న్యూలుక్ బ్యూటీ పార్లర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం న్యూలుక్ బ్యూటీ పార్లర్ అండ్ లేడీస్ కార్నర్ ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్ నిర్వాహకులు ఎండి లతీఫ్ పర్వీన్ దంపతులు ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి వలీ, మున్ను, బాబా, పాషా, ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, కేసాని లింగారెడ్డి, వార్డు సభ్యులు నజీర్ మౌలానా, బొడిగె శంకర్ గౌడ్, ఊరె నరేష్, ముచ్చర్ల కరుణాకర్, ఎలిమినేటి సాయి, బూడిద మల్లేష్, గంట మల్లేష్, అందుగుల వెంకటేష్, విప్పలపల్లి జితేందర్, కూన భాను చందర్, బండారు రామయ్య, సంగెపు మురళి, వివిధ రంగాల వ్యాపారస్తులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

**తుంగతుర్తి ఫిబ్రవరి 13 (జనంసాక్షి)**

గుండెపోటుతో ఉపాధి హామీకులి మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పగిడోజు రంగయ్య (66) రోజు వారి మాదిరిగానే గ్రామ సమీపంలోని గుట్ట పక్కన కెనాల్ దగ్గర ఉపాధి హామీ పనులకు వెళ్ళాడు, పనులు చేస్తుండగా గుండెపోటుకు గురై రంగయ్య ఆకస్మికంగా కింద పడిపోయాడు. అప్రమత్తమైన తోటి కూలీలు సిపిఆర్ చేసిన అప్పటికే మృతి చెంది నట్లు తెలిపారు. మృతునికి భార్య,ముగ్గురు కుమారులు ఉన్నారు.



## 17వ వార్డు కౌన్సిలర్ గా పొట్ట మధు ఘనవిజయం



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** దేవరకొండ మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో 17వ వార్డులో పొట్ట మధు తమ సమీప అభ్యర్థి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు యేకుల కరుణాకర్ పై 427 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. తమ చిరకాల స్నేహితుడు ఆప్త మిత్రుడు పొట్ట మధు దేవరకొండ మున్సిపల్ కౌన్సిలర్ గా ఘనవిజయం సాధించడంతో తమ చిన్ననాటి స్నేహితులు పొగాకు మల్లేష్, జెల్ల అంజి, జెల్ల వెంకటేష్, షేక్ జమీర్ బాబా, షేక్ అజీజ్, సురేష్, ఆరిఫ్ మిత్రులందరూ సంతోషం వ్యక్తం చేసి తమ స్నేహితుడు పొట్ట మధును శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం తమ మిత్రుడు ప్రజలకు సేవలు అందిస్తూ రాజకీయాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చిన్నతనం నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి**

**సర్పంచ్. మల్లె పాక సాయి బాబా**




**తుంగతుర్తి ఫిబ్రవరి 13 (జనంసాక్షి)**

విద్యార్థులు చిన్న తనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం తో పాటు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో పాల్గొని మాట్లాడారు, ప్రతి విద్యార్థి కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులని రాబోవు కాలంలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి ఉపాధ్యాయులు చెప్పే బోధనను శ్రద్ధగా విని కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వేషధారణ తో మెయిన్ రోడ్డుపై కార్ల కాన్వాయ్ తో సందడి చేసి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషధారణతో తరగతి గదిలోకి ప్రవేశించి చక్కగా విద్యాబోధన చేశారు, వీరి వేషాధారణ పలువురిని ఆకట్టుకుంది పాఠశాల ప్రిన్సిపాల్ గా కే సాత్విక, కరస్పాండెంట్గా ఎం యశ్వంత్, ప్రెసిడెంట్ గా డి, యశ్విత, వైస్ ప్రెసిడెంట్ గా ఏ అశ్విని, ప్రధానమంత్రిగా ఆర్ నాగేంద్ర, ముఖ్యమంత్రిగా జి కార్తీక్, ఉప ముఖ్యమంత్రి గా కే గణేష్, వైద్య శాఖ మంత్రిగా జి శ్వేతా శ్రీ, ఐటీ మినిస్టర్ గా పి విజిత, అడవి శాఖ మంత్రిగా వి వెలుగు శ్రీ, ఎంపీగా సిద్ధార్థ, ఎమ్మెల్యేగా రోహన్, కలెక్టర్గా ఎండిషా ఆలం, డీఈవోగా బి జెస్సికా, ఎంఈఓ గా సాయి శ్రీ, డాక్టర్ గా సాయి చరణ్, ఉప్పుల సాయి శ్రీ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య, డైరెక్టర్స్ గోపాల్, ఎండి నజీర్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, ఈరోజి, రమేష్, అనిత, సునీత, సరిత, రాధా, మున్ని, స్వప్న, మాధవి తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# పోచంపల్లి మున్సిపాలిటీలో గెలుపొందిన అభ్యర్థులు వీరే

## కాంగ్రెస్ 6, బిఆర్ఎస్ 5, బీజేపీ 1, ఇతరులు 1

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** పోచంపల్లి మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు గురువారం అధికారులు ప్రకటించారు. మొత్తం 13 వార్డుల్లో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు దక్కించుకుని ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్, బీజేపీ మరియు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ తమ వార్డుల్లో విజయాన్ని నమోదు చేసుకున్నారు. విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:1వ వార్డ్ శ్రీరామ్ మంజుల లింగస్వామి (బీజేపీ 8 ఓట్లు మెజారిటీ), 2వ వార్డ్ కొండమడుగు ఎల్లస్వామి (కాంగ్రెస్ 65), 3వ వార్డ్ రావుల జంగయ్య (కాంగ్రెస్ 241), 4వ వార్డ్ పెద్దల చక్రపాణి (బీఆర్ఎస్ 93), 5వ వార్డ్ బాత్క లింగస్వామి (బీఆర్ఎస్ 146), 6వ వార్డ్ కర్నాటి వరలక్ష్మి నరసింహ (బీఆర్ఎస్ 61), 7వ వార్డ్ రాపోలు కావ్య వేణు (బీఆర్ఎస్ 53), 8వ వార్డ్ దేవరాయ కుమార్ (కాంగ్రెస్ 85), 9వ వార్డ్ జింకల లావణ్య యాదగిరి (స్వతంత్ర 141), 10వ వార్డ్ కొయ్యడ రజిని శ్రీనివాస్ (కాంగ్రెస్ 629), 11వ వార్డ్ కుడికాల అఖిల బలరాం (బీఆర్ఎస్ 140), 12వ వార్డ్ తడక వెంకటేశ్వర్లు (కాంగ్రెస్ 16), 13వ వార్డ్ సూరేపల్లి రాధిక రమేష్ (కాంగ్రెస్ 213). ఈ ఎన్నికల్లో కొయ్యడ రజిని శ్రీనివాస్ అత్యధికంగా 629 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొన్ని వార్డుల్లో స్వల్ప మెజారిటీలతో విజయం సాధించగా, మరికొన్ని చోట్ల గట్టి పోటీ నెలకొంది. ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. విజేత అభ్యర్థులను నాయకులు, ప్రజలు అభినందించారు.




# ఘనంగా అనాజిపురం మోడల్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు

## పాఠశాల ప్రిన్సిపల్ కోడి లింగయ్య

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ వార్షికోత్సవము 2025 - 2026 అదేవిధంగా 10వ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ వేడుకలు ప్రిన్సిపల్ అధ్యక్షతన ఉపాధ్యాయుల, విద్యార్థుల కోలాహలం, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 2025 - 26 విద్యా సంవత్సరమునకు గాను ఎస్ ఏ పరీక్షలలో, అత్యధిక హాజరు నమోదు చేసిన విద్యార్థులు, ఓవరాల్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, స్పోర్ట్స్ స్టార్ అవార్డు, బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు విభాగాలలో విశేష ప్రథమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు



అవార్డులు, సర్టిఫికెట్లు, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య కృషితో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందని పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

- ○సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలు హస్తగతం
- ○తిరుమలగిరి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ గెలుపు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో నాలుగు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. సూర్యాపేట,కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, తిరుమలగిరి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందింది. సూర్యాపేట మున్సిపాలిటీలోమొత్తం 48 వార్డులకు గాను 31 వార్డుల్లో ఘన విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో సూర్యాపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.సూర్యాపేట మున్సిపాలిటీలోని మొత్తం 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 31 వార్డుల్లో, బీఆర్ఎస్ పార్టీ 11 వార్డుల్లో, బిజెపి 1 వార్డులో, మరో 5 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రకటించిన మొరిశెట్టి నివేదిత 46 వార్డు నుండి గెలుపొందారు.

**సూర్యాపేట మున్సిపాలిటీలో విజేతలు...**

1వ వార్డు-బాణోత్ సైదులు (కాంగ్రెస్), 2వ వార్డు- తన్వీర్ హుస్సేన్ సయ్యద్(కాంగ్రెస్)3వ వార్డు- పడిదల సైదులు(బీఆర్ఎస్)4వ వార్డు- భూక్య జ్యోతి(బీఆర్ఎస్) 5వ వార్డు- ధరావత్ విజయ( బీఆర్ఎస్)6వ వార్డు- చిలుముల సునీల్ రెడ్డి(కాంగ్రెస్)7వ వార్డు- ఈద ప్రవీణ్( బీఆర్ఎస్)8వ వార్డు- పోతరాజు ఇందుశ్రీ (బీఆర్ఎస్)9వ వార్డు- బండారు మంగమ్మ(కాంగ్రెస్) 10వ వార్డు-వెంకటి శేఖర్ రెడ్డి( కాంగ్రెస్)11వ వార్డు- ఎలుగూరి ఇందిర (ఇండిపెండెంట్)12వ వార్డు- కోడి నాగరాజు (కాంగ్రెస్)13వ వార్డు-భూక్య కౌసల్య , (కాంగ్రెస్)14వ వార్డు- గాలి సాయికిరణ్ (బీఆర్ఎస్) 15వ వార్డు- పిల్లల భవాని(కాంగ్రెస్)16వ వార్డు- షేక్ జహీర్(కాంగ్రెస్) 17వ వార్డు - బైరబోయిన శ్రీదేవి (కాంగ్రెస్)18వ వార్డు- ఊర రామ్మూర్తి(కాంగ్రెస్)19వ వార్డు- పిడమర్తి కీర్తి (బీజేపీ)20వ వార్డు- చెంచల మణిలత(కాంగ్రెస్)21వ వార్డు- బోలగాని వీణ (కాంగ్రెస్) 22వ వార్డు :- ఎల్గురి అలివేలు(కాంగ్రెస్) 23వ వార్డు- వల్దాస్ లక్ష్మి (కాంగ్రెస్)24వ వార్డు- మన్నెం అరుణ (ఇండిపెండెంట్)25వ వార్డు- కోడి శిరీష(ఇండిపెండెంట్)26వ వార్డు- పోలగాని మాధవి (కాంగ్రెస్) 27వ వార్డు- చిలువేరు లక్ష్మి కాంతమ్మ (ఇండిపెండెంట్)28వ వార్డు- విజయ్ కుమార్ (కాంగ్రెస్) 29వ వార్డు- రాపర్తి భవాని , (కాంగ్రెస్) 30వ వార్డు- నామ అరుణ(కాంగ్రెస్) 31వ వార్డు- కొండపల్లి దిలీప్ రెడ్డి(కాంగ్రెస్)32వ వార్డు- కుంభం రాజేందర్ (కాంగ్రెస్)33వ వార్డు-నాగుల శ్రీనివాస్ (కాంగ్రెస్)34వ వార్డు- తాహెర్ బీన్ మాన్సూర్ (బీఆర్ఎస్)35వ వార్డు- జ్యోతి శ్రీవిద్య(కాంగ్రెస్) 36వ వార్డు- మన్సూర్ బీ(కాంగ్రెస్)37వ వార్డు- బైరు శైలేందర్( కాంగ్రెస్)38వ వార్డు- గండూరి రమేష్ (ఇండిపెండెంట్)39వ వార్డు- దంతాల సాయిప్రియ (బీఆర్ఎస్) 40వ వార్డు- కొణతం రాజేష్ రెడ్డి (కాంగ్రెస్)41వ వార్డు- ఎండీ.షఫీ ఉల్లా (కాంగ్రెస్) 42 వ వార్డు- అంగిరేకుల నాగార్జున(బీఆర్ఎస్)43వ వార్డు- బత్తుల ఝాన్సీ (బీఆర్ఎస్)44వ వార్డు- గునగంటి హేమ(కాంగ్రెస్)45వ వార్డు- గండూరి పావని (బీఆర్ఎస్)46వ వార్డు-మొరిశెట్టి నివేదిత (కాంగ్రెస్)47వ వార్డు- కుమ్మరికుంట్ల వేణుగోపాల్ (కాంగ్రెస్) 48వ వార్డు- వెలుగు వెంకన్న(కాంగ్రెస్)

## కుటుంబాలను నాశనం చేస్తున్న

# అక్రమ సంబంధాలు

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** అక్రమ సంబంధాల కారణంగా ఎన్నో కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి. కేవలం అక్రమ సంబంధం మూలంగానే ఎంతోమంది మరణించిన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నాము కొన్నిచోట్ల భర్త వేరే మహిళతో అక్రమ సంబంధాలు పెట్టుకోగా మరికొన్ని చోట్ల భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధాలు పెట్టుకుంటున్నారు. వీటి మూలంగా ఎంతోమంది భార్య భర్తలు విడిపోగా వారి బిడ్డలు మాత్రం అనాధలవుతున్నారు. వీటికి తోడు వృద్ధ తల్లిదండ్రులు క్షోభిస్తున్నారు. అక్రమ సంబంధాల తప్పులను ముందే గ్రహించి ఉంటే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేవి. ఓ వ్యక్తి తనను మానసికంగా హింసించాడనే నెపంతో యువకుడు మూడు రోజుల క్రితం గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపు తండా గ్రామపంచాయతీ పన్ని తండాకు చెందిన యువకుడు రమావత్ రాజేష్ మృతి సంచలనంగా మారింది. కేశ్య తండాకు చెందిన రమావత్ తిరుపతి వేధింపులతోనే రాజేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. శుక్రవారం రాకేష్ మృతదేహంతో కేశ్య తండాలోని రామావత్ తిరుపతి ఇంటి ముందు ఉంచి ధర్నా చేశారు. తమకు న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని కదిలించే ప్రసక్తే లేదని మృతుడి భార్య కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. మృతుడు రమావత్ రాజేష్ భార్య అనిత ప్రస్తుతం 5 నెలల గర్భవతి కావడంతో తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంది.

సాయంత్రం వరకు తండాలో తిరుపతి ఇంటి వద్ద పోలీసులు మృతుని బంధువులతో మాట్లాడి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయినా వారు వినకపోవడంతో పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. చుట్టుప్రక్కల తండాల నుండి జనాలు భారీగా చేరుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రాంమూర్తి, నేరేడుగొమ్ము ఎస్ఐ నాగేంద్రబాబు, గుడిపల్లి ఎస్ఐ నరసింహ, గుర్రంపోడ్ ఎస్ఐ వెంకన్న తదితరులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



### చండూరు మున్సిపల్ చైర్మన్ పీఠం

# కాంగ్రెస్ కైవసం

### మున్సిపల్ నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టనున్న కోడి శ్రీనివాసులు




చండూరు ఫిబ్రవరి 13 (జనంసాక్షి): చండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక ఈ నెల 16 న మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్ట నున్నారు. హోరా హోరీగా సాగిన మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ 06, మిత్రపక్షం సి పి ఐ 01 వార్డులను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 03 స్థానాలకే పరిమితం కాగా, బీజేపీ 0 స్థానానికే పరితమైంది. ఈ నెల 16 న నూతన మున్సిపల్ చైర్మన్ గా ఆరవ వార్డు అభ్యర్థి కోడి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టనున్నారు.



## దేవుడి దగ్గర రాజకీయాలు తగవు

### సర్పంచ్ జడిగే బుచ్చయ్య

వలిగొండ మండలం ఫిబ్రవరి 13 (జనంసాక్షి)
వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా గ్రామంలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా శివపార్వతుల కళ్యాణం జరుపుకోవడానికి శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయ మాజీ చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డిని స్థానిక సర్పంచ్ జడిగే బుచ్చయ్య అడగగా మీరెవరు చేయడానికి మేమే చేస్తామని దురుసుగా ప్రవర్తించాడని దేవుడి దగ్గర రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు .శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఓట్లేసి నన్ను సర్పంచిగా గెలిపించారని గ్రామంలో అందరం కలిసికట్టుగా శివపార్వతుల కళ్యాణం జరుపుకుందామని దేవాలయ మాజీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డిని అడగగా వారు దేవుని దగ్గర రాజకీయాలు చేయడం సరికాదని ఎద్దేవ చేశారు బీసీల, ఎస్సీలు ఇప్పటివరకు ఎక్కడ ఉన్నారని మాజీ చైర్మన్ మాట్లాడడం ఏమిటని పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఎవరైనా నా తర్వాతనే తేవాలని అనడం మంచిది కాదన్నారు ఇలాంటి దౌర్జన్యాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య ,ఉప సర్పంచ్ ఎస్.కె సైదులు, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి ,వార్డు మెంబర్లు మచ్చ సునీత స్వామి ,మచ్చ నవీన్ , డైమండ్ యూత్ అధ్యక్షుడు స్వామి ,నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి ,ముద్దసాని వెంకట్ రెడ్డి, భీమనబోయిన బిక్షపతి, ఎస్ కే అజ్జు , తదితరులు పాల్గొన్నారు.



## నా విజయానికి కృషి చేసిన ఆర్యవైశ్యులకు రుణపడి ఉంటాను

### ఐదో వార్డ్ అభ్యర్థి చిట్టిపోలు శ్రీదేవి. కరుణాసాగర్

హాలియా జనంసాక్షి ఫిబ్రవరి 13
ఐదో వార్డులో నా విజయానికి కృషి చేసిన ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు అక్కాచెల్లెళ్లకు ఎంతో రుణపడి ఉంటానని చిటిపోలు శ్రీదేవి కరుణాసాగర్ అన్నారు శుక్రవారం నాడు విజయం సాధించిన తర్వాత రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి ఘనంగా సన్మానించారుసన్మానించారు. ఈ కార్యక్రమంలో వజ్ర తేజ రైస్ మిల్లు పార్ట్నర్స్ నల్గొండ జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య యాద ఈదయ్య తదితరులు ఉన్నారు.

## చింతగూడెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ గంగల కృష్ణ

గుర్రంపోడు ఫిబ్రవరి 13 (జనంసాక్షి)
చింతగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల పనులకు ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగల కృష్ణ కొబ్బరికాయ కొట్టి ఈ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అందుగుల ఆరోగ్య, వార్డు సభ్యులు ముక్కామల సైదులు, బుడిగపాక నవ్య, అమరవాది సురేష్, పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగల కృష్ణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా



సౌకర్యం మెరుగుపడుతుందని, దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని వివరించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు దశలవారీగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన కాయకల్ప పీర్ అసెస్మెంట్ టీం

రామన్నపేట, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):
రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం పీర్ అసెస్మెంట్ టీం శంకర్ నాయక్ బృందం సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి వైద్యులు ,వైద్య సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్వేతా ప్రియాంక, సివిల్ సర్జన్ పి వీరన్న, వైద్యులు రాజగోపాల్, మాధవాచారి, శ్రీనివాస్, దేవేందర్, నవీన్ సింగ్, స్వాతి బాయి ,వీణ, రజిని, వరుణ్ రెడ్డి, సుమంగళి, హెడ్ నర్సులు సువర్ణ, సోలి, జ్యోతి, నర్సింగ్, పారామెడికల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు








## హాలియా నందికొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే తన లక్ష్యం

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

హాలియా, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):
హాలియా నందికొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో 11 వార్డులు గెలిచిన సందర్భంగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన భారీ పూలమాలను కార్యకర్తలు 'జయ్ వీర్' మెడలో వేశారుఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే... మున్సిపాలిటీలోని సమస్యలను అంచలంచెలుగా పరిష్కరిస్తూ హాలియాను ఆదర్శ



మున్సిపాలిటీగా మారుస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హాలియా, నందికొండ మున్సిపాలిటీల్లో దాదాపు ఏకపక్ష విజయం సాధించింది. ఈ విజయం పార్టీ ప్రభంజనాన్ని తెలియజేస్తోంది.??పెద్ద ఎత్తున పాల్గొన్న కార్యకర్తలుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఆధిపత్యం మరింత బలపడింది.

# కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థినులకు అవగాహన





**రామన్నపేట, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జనంపల్లి గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు కుష్టు వ్యాధిపై మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య బోధకుడు గోపాల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై తేలికపాటి మచ్చలు లేదా ముదురు రంగు మచ్చలు. ఆ మచ్చలలో స్పర్శ లేకుంటే కుష్టు వ్యాధి లక్షణాలు సంక్రమించినట్టు భావించాలని సూచించారు. 2027 సంవత్సరనీ నాటికీ కుష్ఠ వ్యాధి రహిత భారత దేశంగా తయారు కావడానికి కుష్ఠ వ్యాధి గుర్తింపు, చికిత్స,అంగవైకల్యం లేకుండ తమ వంతు గా కుటుంబం, సమాజం లో కృషి చేస్తామని విద్యార్థులచే అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త ధనలక్ష్మి, సరిత లు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నూతన సంఘాన్ని ఎన్నుకున్నారు. మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనగంటి జగదీష్. ఉపాధ్యక్షుడిగా కూన భానుచందర్, గౌరవ అధ్యక్షుడిగా సముద్రాల మధు, కోశాధికారిగా విప్పలపల్లి నరేష్ లను అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్, ఎండి ఆరిఫ్, రఘు, సంతోష్, సాయి, ఉపేందర్, సతీష్, మురళి, నగేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# నేరేడుచర్ల మున్సిపాలిటీ హస్తగతం

## 15 వార్డులకు గాను 9 కాంగ్రెస్, 5 బి ఆర్ ఎస్, 1 జనసేన



నేరేడుచర్ల (జనంసాక్షి)

మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది 15 వార్డులకు గాను 9 కాంగ్రెస్ 5 బి ఆర్ ఎస్ 1 జనసేన పార్టీలు గెలుపొందాయి. వార్డుల వారీగా గెలిచిన అభ్యర్థుల వివరాలు, ?1 వ వార్డు: గుగులోతు రవినాయక్ (బీఆర్ఎస్) – తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ శంకర్ పై 146 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.?2వ వార్డు: యారవ లక్ష్మి (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి పోరెడ్డి పద్మపై 294 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.?3 వ వార్డు: దొండపాటి అప్పిరెడ్డి (బీఆర్ఎస్) – కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలకూరి ప్రకాష్ పై 100 ఓట్ల మెజారిటీతో గెలిచారు.?4వ వార్డు: కొణతం మంజుల (కాంగ్రెస్) – స్వతంత్ర అభ్యర్థి షేక్ రహీం అలీషా రహముద్దీన్ పై 72 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.5 వ వార్డు: నన్నెపంగ శ్రీనివాస్ (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి రేడపంగ నాగరాజు పై 212 ఓట్ల మెజారిటీతో గెలిచారు.?6 వ వార్డు: నూకల సందీప్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి చిత్తలూరి సైదులు పై 189 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.7 వ వార్డు: వాసా జ్యోతి (బీఆర్ఎస్) – కాంగ్రెస్ అభ్యర్థి చింతమళ్ళ కోటేశ్వరమ్మ పై 112 ఓట్ల మెజారిటీతో గెలిచారు.?8 వ వార్డు: తాళ్ల లావణ్య (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి దొండపాటి కాంతమ్మ పై 25 ఓట్ల మెజారిటీతో గెలిచారు.?9 వ వార్డు: ఇంజమూరి శ్రీకాంత్ (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి ఇంజమూరి రాములు పై 211 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.?10 వ వార్డు: ఇంజమూరి వెంకటమ్మ (బీఆర్ఎస్) – కాంగ్రెస్ అభ్యర్థి మచ్చ వాణి పై 10 ఓట్ల మెజారిటీతో గెలిచారు.11 వ వార్డు: మహ్మద్ షహీన్ (బీఆర్ఎస్) – కాంగ్రెస్ అభ్యర్థి షేక్ మొగలాబి పై 92 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.?12 వ వార్డు: అబ్దుల్ కలీం అహ్మద్(కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి తాళ్లూరి సాయిరాం పై 115 ఓట్ల మెజారిటీతో గెలిచారు.?13 వ వార్డు: బొలిశెట్టి లక్ష్మయ్య (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి గుర్రం మార్కండేయ పై 113 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.?14 వ వార్డు: ఆరూరి విజయలక్ష్మి (జనసేన) – బీఆర్ఎస్ అభ్యర్థి వల్లంశెట్ల జ్యోతి పై 29 ఓట్ల మెజారిటీతో గెలిచారు.15 వ వార్డు: కొనతం వెంకటరెడ్డి (కాంగ్రెస్) – బీఆర్ఎస్ అభ్యర్థి నాగండ్ల శ్రీధర్ పై 205 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇందులో నాలుగో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కొనతం. మంజుల, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొనతం వెంకట్ రెడ్డి, వీరిద్దరూ భార్యాభర్తలిద్దరూ గెలవడం విశేషం.

# ఖమ్మం రీజియన్ అభివృద్ధికి మేధో మథనం

## ఆదాయ వృద్ధి-వ్యయ నియంత్రణపై కీలక చర్చలు

**ఖమ్మం, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఖమ్మం రీజియన్ సమగ్ర అభివృద్ధి దిశగా కీలక అడుగు వేసింది. సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడం, ఆదాయ వృద్ధిని సాధించడం, వ్యయ నియంత్రణ చర్యలను కట్టుదిట్టం చేయడం లక్ష్యంగా ఖమ్మం నూతన బస్టాండ్ మీటింగ్ హాల్‌లో మేధో మథన (బ్రెయిన్‌స్టార్మింగ్) సమావేశం ఘనంగా నిర్వహించారు. రీజినల్ మేనేజర్ సరి రామ్ ఖమ్మం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రీజియన్‌కు చెందిన అధికారులు, డిపో మేనేజర్లు పాల్గొని సంస్థ ప్రగతికి అవసరమైన వ్యూహాలపై సవివరంగా చర్చించారు. ప్రస్తుత ఆదాయ వనరుల విశ్లేషణతో పాటు కొత్త ఆదాయ మార్గాల అన్వేషణ, ప్రత్యేక రూట్ల రూపకల్పన, ప్రయాణికులకు మెరుగైన సేవలందింపు, సమయపాలన పాటించడం వంటి అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఇంధన వినియోగ నియంత్రణ, వాహనాల సమర్థ వినియోగం, ఖర్చుల తగ్గింపు, డిపో స్థాయిలో పర్యవేక్షణ బలోపేతం వంటి అంశాలపై అధికారులు తమ సూచనలు వెల్లడించారు. ప్రయాణికుల సంతృప్తి పెరిగితేనే సంస్థకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని రీజినల్ మేనేజర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ లక్ష్యాల సాధనలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసి ఖమ్మం రీజియన్‌ను ఆదర్శంగా నిలపాలని రీజినల్ మేనేజర్ పిలుపునిచ్చారు.

# భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ దే హవా

○ ప్రజా తీర్పుతో ఏకపక్ష విజయం ○మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేత ఖాయం

**భువనగిరి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)** భువనగిరి పట్టణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి పట్టణ పాలనపై పూర్తి ఆధిపత్యం చాటుకుంది. మొత్తం 35 వార్డులకు జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 22 స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. ప్రజా మద్దతు స్పష్టంగా కాంగ్రెస్ వైపు నిలవడంతో, మున్సిపల్ పీఠంపై ఆ పార్టీ జెండా ఎగరడం ఖాయమైంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ విజయోత్సాహాన్ని వ్యక్తం చేశాయి. ఇతర పార్టీల విషయానికి వస్తే, బీఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు తలో 4 స్థానాలు గెలుచుకోగలిగాయి. ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించడం గమనార్హం. అయితే మొత్తం సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించడంతో పాలనలో ఎటువంటి ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. ఈ ఫలితాలను రాజకీయ విశ్లేషకులు పట్టణ ప్రజల అభిప్రాయానికి ప్రతిబింబంగా భావిస్తున్నారు. అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారంలో ఇచ్చిన హామీలపై ప్రజలు విశ్వాసం ఉంచినట్టుగా విశ్లేషిస్తున్నారు. మొత్తానికి భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేయడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇకపై పట్టణ అభివృద్ధి దిశగా తీసుకునే నిర్ణయాలు ఎలా ఉంటాయన్నదానిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

## దేవరకొండ మున్సిపాలిటీలో

# కాంగ్రెస్ ఘన విజయం

## ఎమ్మెల్యేకి డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత సత్కారం

**దేవరకొండ, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో దేవరకొండ మున్సిపాలిటీలో అధిక స్థానాలను సాధించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ని శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసమే ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలునాయక్ సమర్థ నాయకత్వం, పట్టణ అభివృద్ధిపై చూపిన కట్టుబాటు, ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చురుకుదనం వల్లే పార్టీకి ఘన విజయం సాధ్యమైందని అన్నారు.

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈ విజయం దేవరకొండ ప్రజలదేనని, ప్రతి కార్యకర్త శ్రమ ఫలితమని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పరిపాలన కోసం మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా పోస్టల్ మెగా మేళా

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర, ఈ బయ్యారం ఎస్సై సురేష్**

**పినపాక, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):**
పినపాక మండలం ఈ బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ మెగా మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామీణ ప్రజలకు పోస్టల్ సేవలను చేరువ చేయడం, కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాలపై అవగాహన కల్పించడం, ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ సేవలను విస్తరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం గాంధీచౌక్ బ్రాంచ్ ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మణుగూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ రామ్మూర్తి , మణుగూరు సబ్ డివిజన్ మెయిల్ ఓవర్ సీల్ సత్యనారాయణ, మధు పాల్గొని పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు వివరణ ఇచ్చారు. గ్రామంలో పోస్టల్ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు వివరించారు. ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, రికరింగ్ డిపాజిట్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి పొదుపు పథకాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు సుకన్య సమృద్ధి యోజనపై ఆసక్తి చూపారు. వృద్ధులు సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులు, కూలీలు ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ ద్వారా నగదు జమ, ఉపసంహరణ, డబ్బు బదిలీ, బిల్ చెల్లింపుల వంటి




సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్నారు. కార్యక్రమానికి స్థానిక ఈ. బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ సురేష్ హాజరై ప్రజలకు భద్రతా పరమైన సూచనలు చేశారు. పోస్టల్ అందించే ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయ్యారం గ్రామ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు గంగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని పోస్టల్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ మెగా మేళా సందర్భంగా అనేకమంది కొత్త ఖాతాలు ప్రారంభించడంతో పాటు పలు సేవలను వినియోగించుకున్నారు. గ్రామంలోనే పోస్టల్, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది దీక్షితులు, సర్వేశ్వరరావు, పోస్టుమెన్ శ్రీనివాసరావు, అనిల్, ప్రసాద్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావిజయం - మధిర చరిత్రలో ఎరుగని ప్రభంజనం

**డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**







**మధిర, ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్–టిడిపి కూటమి పోటీచేసిన 22 స్థానాల్లో ఒకటి మినహా 21 స్థానాల్లో గెలుపొందటం చారిత్రాత్మక విజయమని ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఎవరెన్ని ప్రలోభాలు పెట్టినా, మధిర పట్టణాభివృద్ధి కి భట్టివిక్రమార్క చేస్తున్న కృషికి మధిర ఓటర్లు పట్టంకట్టి, ఏకపక్ష గెలుపును అందించారని రామనాథం పేర్కొన్నారు. కాంగ్రెస్–టిడిపి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు, కష్టపడ్డ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపి, పట్టణ అభివృద్ధి లో శక్తివంచన లేకుండా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎన్నికల్లో గెలిచిన టిడిపి అభ్యర్థులు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (బాబు)(16వ వార్డు), ములకలపల్లి వినయ్ (17), బోడేపూడి రేవతి(10) ఇళ్లకు వెళ్లి అభినందించారు. ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ చెరుకూరి కృష్ణారావు, గడ్డం రమేష్, వట్టికొండ రామమోహన్ రావు, వాసిరెడ్డి ఉపేంద్ర యితర టిడిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ రామనాథం వెంట వున్నారు.

# ఎదులాపురం మున్సిపల్ ఎన్నికల్లో హస్తందే హవా

**○24 వార్డులు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ..**
**○ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు చుక్కలు చూపిన హస్తం పార్టీ అభ్యర్థులు..**
**○సింగిల్ గానే చైర్మన్ పీఠం కైవసం..**

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 13:(జనం సాక్షి)**
ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. ఎదులాపురం మొత్తం 32 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ 24 వార్డులు, బిఆర్ఎస్ పార్టీ 2 వార్డులు, సిపిఎం పార్టీ 2 వార్డులు, సీపీఐ పార్టీ 3 వార్డు లు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక స్థానం లో గెలుపొందారు. ఏదులాపురం మున్సిపాలిటీ పాలకవర్గాన్ని చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 16 కాగా కాంగ్రెస్ 24 వార్డుల్లో గెలుపొంది చైర్ పర్సన్ సొంతం చేసుకుంది.



**కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన అభ్యర్థులు :**
1వ వార్డ్... కాంగ్రెస్ (రెడ్డి పల్లి)చింతమళ్ళ రవీందర్.
2వ వార్డ్... కాంగ్రెస్ ( రాజీవ్ స్వగృహ )ఏనుగు స్వరూప.
4వ వార్డ్... కాంగ్రెస్ ( జలగంనగర్)బోయిన కుమారి.
5వ వార్డ్... కాంగ్రెస్ (పెద్దతండా)నాగేంద్ర ప్రసాద్.
6వ వార్డ్... కాంగ్రెస్ ( సాయి ప్రభాత్ నగర్ )వేమిరెడ్డి శివదేవి.
7వ వార్డ్... కాంగ్రెస్ ( గుర్రాలపాడు)బుర్ర మహేష్.
8వ వార్డ్... కాంగ్రెస్ ( వెంకటగిరి)సానగాని సుశీల.
9వ వార్డ్... కాంగ్రెస్ ( వెంకటగిరి)కందుకూరి శేషమ్మ
11వ వార్డ్...కాంగ్రెస్( గుది మల్ల ) పేరం వెంకటలక్ష్మి.
13వ వార్డ్... కాంగ్రెస్ (వేంకటగిరి)బైరు కోటేశ్వరరావు.
14వ వార్డ్... కాంగ్రెస్ ( తెల్దారుపల్లి ) తమ్మినేని నవీన్.
15వ వార్డ్...కాంగ్రెస్ (ఏకగ్రీవం)తెల్దారుపల్లి. తమ్మినేని మంగతాయి.
16వ వార్డ్... కాంగ్రెస్ (మద్దులపల్లి) ఇనుప రాంబాబు.
17వ వార్డ్... కాంగ్రెస్(మద్దులపల్లి) గుడ్డు గొర్ల కృష్ణకుమారి.
18వ వార్డ్... కాంగ్రెస్ (బారుగూడెం) పండూరి అరుణ.
19వ వార్డ్...కాంగ్రెస్(గొల్లగూడెం) మాలాది కృష్ణ.
21వ వార్డ్... కాంగ్రెస్ (ముత్తగూడెం)కోటమర్తి సునీత.
22వ వార్డ్... కాంగ్రెస్ (సాయి గణేష్ నగర్) సోము వెంకటేశ్వర రెడ్డి.
23వ వార్డ్... కాంగ్రెస్ (సత్యనారాయణ పురం) పోకబత్తిని అనిత.
24వ వార్డ్... కాంగ్రెస్ (సూర్య నగర్, చిన్నతండా) బానోత్ భాస్కర్.
25వ వార్డ్... కాంగ్రెస్ (టీచర్స్ కాలనీ, నడిమితండా) కడవ నవీన్ కుమార్.
26వ వార్డ్... కాంగ్రెస్ (పెద్ద తండా) బానోత్ దివ్య.
27వ వార్డ్... కాంగ్రెస్ ( ఆర్ఎస్ నగర్ పెద్ద తండా ) భూక్య ఫుల్ చందు.
29వ వార్డ్... కాంగ్రెస్ ( వరంగల్ క్రాస్ రోడ్ ) వెంపటి ఉమా.

**బిఆర్ఎస్ పార్టీ గెలుపొందిన అభ్యర్థులు :**
10వ వార్డు బిఆర్ఎస్ (గుదిమల్ల )పెరుమాళ్ళ పల్లి మరియమ్మ.
12 వ వార్డు బీఆర్ఎస్ (వేంకటగిరి )మొర్రిమేకల సత్యనారాయణ.

**సిపిఎం పార్టీ గెలుపొందిన అభ్యర్థులు :**
20వ వార్డు.. సిపిఎం (ముత్తగూడెం )గుదే మల్లయ్య.
31 వ వార్డు.. సిపిఎం (ఎదులాపురం )ఊరడి హైమావతి.

**సిపిఐ పార్టీ గెలుపొందిన అభ్యర్థులు:**
28 వ వార్డు.. సీపీఐ (వరంగల్ క్రాస్ రోడ్డు )దండి రంగారావు.
30 వ వార్డు.. సీపీఐ (వరంగల్ క్రాస్ రోడ్డు )దండి శ్రీజ.
32 వ వార్డు.. (ఎదులాపురం) మామిండ్ల శ్రీనాథ్.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ వాలీబాల్ క్రీడలకు ఎంపికైన అరుణోదయ విద్యార్థి



**పెనుబల్లి, ఫిబ్రవరి 13(జనంసాక్షి )**
సిఎం కప్ వాలీబాల్ కేటగిరి లొ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పెనుబల్లి మండలం వి ఎం బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యాడు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పట్రా ప్రేమ్ జనవరి నెలలో వి ఎం బంజర్ హైస్కూల్ లొ జరిగిన సీఎం కప్ వాలీబాల్ క్రీడా పోటీల్లో అరుణోదయమెరిట్ స్కూల్ తరపున ఆడి రాష్ట్రస్థాయి లో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బి శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమను అభినందించారు.

# జాతర ఏర్పాట్లు పరిశీలించిన డి.ఎస్.పి

**మేళ్లచెరువు( జనంసాక్షి)**
మేళ్లచెరువులోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 19వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లు విఐపి దర్శనం క్యూలైలను తదితర వివరాలు తెలుసుకున్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. దేవాలయ ప్రాంగణం అంతా భక్తి భావంతో ఉండేటట్లు చూసుకోవాలని డిఎస్పి అన్నారు. ఆయన వెంట ఎస్ఐ పరమేష్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఉన్నారు.



# పారిశుద్ధ్య పనుల నిర్వహణపై కార్యదర్శిపై ఆగ్రహం

**తిరుమలగిరి గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డీపీఓ శంకర్‌నాయక్**

**ఫిబ్రవరి 28 వరకు 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆదేశం**





**తిరుమలగిరి (సాగర్ ) ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** జిల్లా పంచాయతీ అధికారి శంకర్‌నాయక్ శుక్రవారం తిరుమలగిరి గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు . గ్రామపంచాయతీ సెగ్రిగేషన్ షెడ్, పారిశుధ్యం, రికార్డులు పరిశీలించిన ఆయన, గమనించిన లోపాల పై పంచాయతీ కార్యదర్శి శేఖర్‌ను తీవ్రంగా హెచ్చరించారు. పారిశుధ్యాన్ని వెంటనే మెరుగుపరచాలని ఆదేశించారు. సెగ్రిగేషన్, కంపోస్ట్ పిట్‌లలో ప్రతిరోజూ విభజన, కంపోస్ట్ తయారీ జరపాలని స్పష్టం చేశారు. ఇంటి పన్నుల వసూళ్లు చాలా తక్కువగా ఉన్నందున, ఈ నెల చివరికి 100 శాతం వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్చార్జి ఎంపీడీఓ బిక్షం రాజు, తిరుమలగిరి సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ , రంగుండ్ల సర్పంచ్ ఆంగోతు గోపాల్ నాయక్ , ఇరిగి శ్రీను తదితరులు ఉన్నారు.



## సెయింట్ మేరీస్ పాఠశాలలో
# ఆంగ్ల భాషా దినోత్సవం

**దేవరకొండ, ఫిబ్రవరి 13(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ లో శుక్రవారం ప్రముఖ ఆంగ్ల కవయిత్రి స్వాతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి సరోజినీ నాయుడి చిత్రపటాని కి పూలమాల తో నివాళులు అర్పించారు. విద్యార్థులకూ ఆంగ్ల భాష యొక్క ఆవశ్యకతని వివరించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీల నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థు లు చాలా చురుకుగా పాల్గొన్నారు. ఆంగ్ల భాష పట్ల మక్కువ ని పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఉద్యోగ నియామక పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకుంటారని పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ బల్ల నక్షత్రం తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు

సంస్థాన్ నారాయణపురం. ఫిబ్రవరి 13. (జనంసాక్షి):
సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ గ్రామ పరిధిలో హజ్రత్ గాలిబ్ దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు నారాయణపురం గ్రామం నుండి గంధం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ముస్లిం మత పెద్దలు పూజా నిర్వహించి, సులేమాన్ ఇంటి నుండి గంధం ఊరేగింపు ప్రారంభించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కట్ల వనజ భాస్కరాచారి, చింతల శైలజ సత్యనారాయణ, సభావాత్ రఘు, పందుల యాదగిరి గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, రహీం షరీఫ్, రాచకొండ రమేష్ బాబు, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటీ రాజు గౌడ్, లింగంపల్లి జంగయ్య, మొహమ్మద్ హర్షద్, మహమ్మద్ అడ్డు, అల్తాఫ్, జాంగిర్, ఉమా ఫారుక్ ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు





# బస్టాండ్‌కు మహర్ధశ

**మేళ్లచెరువు( జనం సాక్షి)**
మహాశివరాత్రి జాతర సందర్బంగా ఏళ్ల తరబడి అజ్ఞాతం లో ఉన్న మేళ్లచెరువు ఆర్టీసీ బస్టాండ్ మోక్షం కలిగింది. మరో రెండు రోజుల్లో జాతర మొదలు కావడంతో భక్తుల సౌకర్యార్ధం బస్టాండ్ ను వినియోగంలోకి తెస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శుక్రవారంనుండి ఆర్టీసీ బస్ ను బస్టాండ్ నుండి కోదాడకు నడుపుతున్నట్లు వారు తెలిపారు. ఎట్టకేలకు బస్టాండ్ కు బస్ రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్టీసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# దేవరకొండలో హస్తం పార్టీదే ఆధిపత్యం

**○20 లో 6 స్థానాలు కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ○అభ్యర్థులు నేటితో ఉత్కంఠకు తెర**

**దేవరకొండ, ఫిబ్రవరి 13(జనంసాక్షి)**
ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం నల్గొండ జిల్లా లు కేంద్రంలో అభ్యర్థుల సమక్షంలో అధికారులు వెల్లడించారు. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. అనంతరం సాధారణ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. వెబ్‌కాస్టింగ్, 144 సెక్షన్ మధ్య పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. దేవరకొండ మున్సిపాలిటీ 20 వార్డులలో 11 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, టిఆర్ఎస్ 6 బిజెపి 1, ఇండిపెండెంట్ 2 స్థానాలు కైవసం చేసుకున్నాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి కొన్ని వార్డులు హోరాహోరీగా సాగాయి. 11 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం అభ్యర్థులను అభ్యర్థులు చెల్లాచేదురు కాకుండా కాంగ్రెస్ పార్టీ జాగ్రత్త పడి ముందస్తుగా అభ్యర్థులను అజ్ఞాతంలో ఉంచినట్టు సమాచారం.




## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**దేవరకొండ, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)**
దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్ , పొట్ట మురళి, పొట్ట మధు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో ఆరు స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్ , నీలా రవికుమార్ , కేతావత్ రవీందర్ నాయక్ ,ఇమ్రాన్, బూరన్, సర్పంచ్ బావోజీ, బిఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసీరామ్, నేనావత్ నాగార్జున, జమీర్ బాబా, పగిడిమర్రి నాగరాజు, ఎర్ర విజయ్,లింగం, ప్రశాంత్,తదితరులు ఉన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీ కైవసం చేసుకున్న కాంగ్రెస్

## కాంగ్రెస్ 12, టిఆర్ఎస్ ఏడు , ఇండిపెండెంట్ 1





**కల్లూరు ఫిబ్రవరి 13(జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి చైర్మన్ దక్కించుకుంది. మున్సిపాలిటీ ఎన్నికల ప్రారంభ నుండి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ లు నువ్వా నేనా అనే రీతిలో పోటా పోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎవరికి వాళ్లు మేమే గెలుస్తామని ప్రచారం చేసుకున్నారు. ఓటర్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలు ఈ గెలుపుకు దోహదంపడ్డాయి. కాంగ్రెస్ పార్టీ 12 వార్డులు, టిఆర్ఎస్ పార్టీ 7 వార్డులు, కాంగ్రెస్ రెబల్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థుల వివరాలుఒకటో వార్డు జిల్లెల స్వాతి, కాంగ్రెస్ అభ్యర్థి సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కర్నాటి నాగమణి పై 92 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండో వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి ఎక్కిరాల ప్రసన్నకుమార్ పై కాంగ్రెస్ అభ్యర్థి బీరవెల్లి మాధవ్ 149 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మూడో వార్డు దాసరి చంద్రశేఖర్ టిఆర్ఎస్ అభ్యర్థి పై దాసరి సుధారాణి కాంగ్రెస్ అభ్యర్థి 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నాలుగో వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి మాచర్ల నాగరాజు పై కాంగ్రెస్ అభ్యర్థి భానోత్ రాంబాయి 115 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఐదవ వార్డ్ లో టిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చింతామణి పై కాంగ్రెస్ అభ్యర్థి శిలం కోటేశ్వరి 232 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆరో వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మమత పై కాంగ్రెస్ అభ్యర్థి మారోని 246 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఏడవ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ కృష్ణ పై కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ మోహన్ 4 ఓట్ల తో గెలుపొందారు. ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లక్కినేని సతీష్ పై బిఆర్ఎస్ అభ్యర్థి లక్కినేని రఘు96 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కళ్యాణపు కృష్ణకుమారి పై టిఆర్ఎస్ అభ్యర్థి కళ్యాణపు నవ్య 41 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు 10వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్దబోయిన మల్లేశ్వరరావు పై కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు 42 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 11 వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి వికృతి మాధవి పై కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ శెట్టి లక్ష్మి 56 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ పై టిఆర్ఎస్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్ 99 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కుసునూరి లక్ష్మి పై టిఆర్ఎస్ అభ్యర్థి దార్ల చిన్న లక్ష్మి 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గా జై పునిష బేగం పై టిఆర్ఎస్ అభ్యర్థి సయ్యద్ రేష్మ 181 మెజార్టీతో గెలుపొందారు. 15వ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి ఆప్ప పై యాస నాగమణి 76 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 16వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దామాల్ రాజు పై ఇండిపెండెంట్ అభ్యర్థి ఉబ్బన రాంబాబు 62 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 17వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వేము విజయలక్ష్మి పై టిఆర్ఎస్ అభ్యర్థి కనపర్తి శ్యామల 24 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 18 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దోనపాటి శ్రీనివాస్ రావు పై పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) 74 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 19వ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి ఖమ్మంపాటి స్వరూప పై ఖమ్మంపాటి రాధా 117 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 20వ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి ఎనుముల శివ పై కాంగ్రెస్ అభ్యర్థి గుండ్ల పుల్లారావు 32 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.



# శివాలయానికి మైక్ సెట్ అందజేత

**వలిగొండ మండలం ఫిబ్రవరి 13 (జనం సాక్షి )** వలిగొండ మండలంలోని వెల్వర్తి గ్రామంలో శివాలయానికి చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాలయానికి మైక్ సెట్ దాతగా కాసుల ప్రశాంత్ గౌడ్, తన తండ్రి కాసుల శంకరయ్య జ్ఞాపకార్థకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు సామల కొండల్ రెడ్డి, యూత్ సభ్యులు పరకాల కిషోర్, మల్లం గణేష్, పరకాల సాయికిరణ్, చిట్టోజు నరసింహ చారి, చిట్టోజువెంకటరమణ చారి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ హస్తగతం

## అధికార కాంగ్రెస్ కి.. 31 వార్డులు , టిఆర్ఎస్ కి 14 వార్డులు



**(జనం సాక్షి మిర్యాలగూడ )..** మిర్యాలగూడ మున్సిపాలిటీని అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది. మొత్తం 31 స్థానాలు గెలుచుకొని చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నది. ఉత్కంఠ భరితంగా సాగిన మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికలలో మొత్తం 48 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ 31 వార్డులు, టిఆర్ఎస్ పార్టీ 14 వార్డులు, బిజెపి 1 వార్డు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 1వార్డు, ఇండిపెండెంట్ అభ్యర్థి 1 వార్డు గెలుపొందడం జరిగింది. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా ముగిసింది.మ్యాజిక్ ఫిగర్ కన్న ఎక్కువ స్థానాలు గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోనుంది. కాక 18 వ వార్డు బూడిద సైదులు ఒక్క ఓటుతో గెలవగా రీ కౌంటింగ్ నిర్వహించారు. అయినప్పటికీ ఒక్క ఓటు ఆదికం రావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడిద సైదులు గెలుపు పొందినట్లుగా అధికారులు ప్రకటించారు.



# స్వాములవారి లింగోటం పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి, ఫిబ్రవరి 13 (జనంసాక్షి)** మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కలెక్టర్ గా ,సర్పంచిగా,ప్రధానోపాధ్యాయులుగా,ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు,పాఠశాల సమయం అనంతరం ఈ కార్యక్రమంలో మంచిగా విధులు నిర్వహించిన వారికి బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒక్కరోజు ఉపాధ్యాయుల బాధ్యత చేపట్టిన విద్యార్థులు అందరికీ కూడా ఉపాధ్యాయుని యొక్క బాధ్యత ఎంత కీలకమైందో మీకందరికీ కూడా అర్థమవుతుంది మన చదువు కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయుల పట్ల గౌరవం చాటుకోవడం అలాగే స్టేజ్ భయం పోగొట్టుకొని అందరి ముందు ధైర్యంగా మాట్లాడడం మరియు నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవడం ఇవన్నీ కూడా మీకు ఇలాంటి కార్యక్రమం ద్వారా తెలుస్తాయి అలాగే అందరు కూడా ఇలాంటి యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటూ చివరగా "గురువు బాట – దేశానికి మేలు బాట" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, సునీత, మునిస,వట్టికోటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం

**నూతనకల్ ఫిబ్రవరి 13 ( జనంసాక్షి)** మండల పరిధిలోని సోమ్లతండ గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించి ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి ని నిర్మూలించాలని సర్పంచ్ దీపా శంకర్ నాయక్ అన్నారు సీజనల్ వ్యాధుల గురించి పరిసరిసరాల పరిశుభ్రత దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించి 'వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం' అనే నినాదంతో స్పర్శ కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించి గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అవగాహన కల్పించామని సిహెచ్ఓ చరణ్ నాయక్ అన్నారు ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బొడిపెలు అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్ల యితే వారికి ఎండిటీ చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకన్న,మనీషా, ఝాన్సీ, శాంత, ఏఎంఎం శ్రీదేవి, అంగన్వాడి టీచర్ కమల భార్గవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి శిబిరం



**వలిగొండ మండలం ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** వలిగొండ మండలం లోని నాతాళ్ళ గూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ తవుటం ఉమామహేశ్వర్ ఉచిత ప్రాథమిక కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మేరకు ఆప్టికల్స్ ,ఉచిత ఆపరేషన్లు చేయడానికి రికమెండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటే జంగమ్మ లింగస్వామి, వార్డు సభ్యులు మన్ను నరసింహ నారీ లింగస్వామి, గ్రామ పెద్దలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.